


# పరివిజం?

గాదె వెంకట్రామారెడ్డి

ఏటి ఒడ్డునవున్న మామిడి తోట చేరుకునే సరికి సాయంత్రం మూడు గంటలయింది. నేను వెళ్ళవలసిన వూరు అక్కడికి అరమైలు మాత్రమే వుంటుంది. దాదాపు రెండు సంవత్సరాల క్రితం చూసినా కూడా నా మనసులో ఆ విషయం బాగా జ్ఞాపకం వున్నది. ఆకాశం నిండా మేఘాలు క్రమ్ముకొని వుండడం మూలాన గాలి చల్లగా వీస్తోంది. సరుగు చెట్ల నుండి వచ్చే తియ్యని శబ్దంకాని, చల్లటి గాలి గాని నా మనస్సును ఆకర్షించగా ఆహ్లాదపరచలేక పోతున్నాయ్. అడుగులు త్వరగా పడడంలేదు. ఇసుకలో నడుస్తూండడంవలననో లేక, ఊరు దగ్గరకు వస్తూండడమో!— ఖచ్చితంగా చెప్పలేను. కాని ఒకటి మాత్రం నిజం. నా అడుగులు యాంత్రికంగా పడుతున్నాయ్.

“ఎలాంటి స్థితిలో ‘జ్యోతి’ని చూడవలసి వస్తుందో!” అనే సంశయం నన్ను బాధ పెడుతోంది. ఈ సంశయానికి కారణాలు లేకపోలేదు.

......... మొన్న నేను సెలవులకు యింటికెళ్ళినపుడు ఒకసారి మామయ్య గారి యింటికి వెళ్ళక తప్పింది కాదు. జ్యోతి పెండ్లయిన తర్వాత వాళ్ళింటికి వెళ్ళడం నేను విధిగా మానుకోవలసి వచ్చింది. ఎపుడన్నా బజారులో కనిపిస్తే మామయ్యతో తప్పదన్నట్లు రెండు మాటలు మాట్లాడేవాడిని. అంతే! దీనికి కారణం మామయ్య విచారంగా వున్నపుడు చూడలేకనే! అప్పటికే జ్యోతి సంసారాన్ని గురించి వూళ్ళో అనుకుంటున్న మాటలు నేను వినడం తటస్థించింది. అందుకే వాళ్ళ యింటికి వెళ్ళడం మానివేశాను.

కాని ఆ రోజున తప్పలేదు. మామయ్య బజారులో కలిసి “మీ అత్తయ్య పిలుస్తుంది వెళ్ళు.” అన్నాడు. ఆయన మాటను కాదనే ధైర్యం నాలో లేదు. నేను వెళ్ళేసరికి అయిదు సంవత్సరాల ‘ఉష’ “అవ్వా బావ వచ్చాడు.” అని యింట్లోకి పరుగెత్తుకు వెళ్ళింది. నేను వసారాలో మంచం పైన కూర్చున్నాను.

“ఇటు తిరిగి చూడు...... అల్లాగా కూనివేశావేం?” అన్నది క్రొత్తగా పెట్టుకున్న కళ్ళజోడును సవరించుకొని అత్తయ్య ఆశ్చర్యంగా ఆ కళ్ళజోడును మాసి

ఎంత నాళ్ళు చెక్కలయ్యేలంత నవ్వు వచ్చింది. అదే రెండు సంవత్సరాల క్రితం అయితే యెంతగా నవ్వేదానినో! ప్రయత్నపూర్వకంగా నవ్వుని ఆపు చేసుకుని—

"తీరిక లేదు." అని తడబడుతూ ఒక మాట అడ్డువేశాను. కానీ, నాకు తీరిక లేనంత పని, యింటి దగ్గర యేమీ వుండదు' అని ఆమెకు తెలుసు.

'మళ్లీ వెళ్లేది ఎప్పుడు?'' అన్నది, పై మాటకు సంబంధం లేకుండా.

"నాల్గు రోజుల్లో వెళ్లిపోతాను." అన్నాను. అత్తయ్య కంటే ముందు నేనే 'జ్యోతి' ప్రస్తావన తేస్తే బాగుంటుందనే వుద్దేశంతో,

"మొన్ననే జ్యోతి వచ్చి వెళ్లిందటగా! బావున్నదా?'' అన్నాను. జ్యోతి ప్రస్తావన తెచ్చేసరికి మా అత్తయ్య ముఖంపై విచార రేఖలు అలుముకున్నాయ్. ఆ విషయం స్పష్టంగా కనిపిస్తోంది. దాంతో నా మనస్సు చివుక్కుమంది. ఇందుకే ఆ ప్రస్తావన తీసుకురాను.

'బాగులేదు, పాడులేదు. మీ మామయ్య దాని గొంతు కోశాడు. నేను చెప్పినట్లు చేస్తే కడుపుతో పల్లు కదలకుండా హాయిగా బ్రతికేది. చూసి చూసి యమకింకరుల మధ్యలో పెట్టాడు. ఇంక యిప్పుడు యేమనుకొని యేం లాభం? దాని బ్రతుకు యెట్లా తెల్లారుతుందో!'' అన్నది విచారంగా.

'పరవాలేదులే, అవే సర్దుకుపోతాయ్.'' అన్నాను. ఆ మాటలు నేను మనస్ఫూర్తిగా అనలేదు.

ఏం సర్దుకుపోతాయ్ బాబూ! రోజురోజుకు ఎక్కువయిపోతున్నాయ్.'' అన్నది నిట్టూరుస్తూ. ఏం జరుగుతున్నాయని నేను ప్రశ్నార్థకంగా చూశాను.

'ఏం లాభం యెంతజేసి? ఇంట్లో జరగవలసినవన్నీ బజారు కెక్కి నలుగురిలో నగుబాట్లు అవ్వక తప్పడం లేదు. అమ్మాయి వలన కలిగే బాధ కంటే ఈ బాధ యెక్కువయింది. ప్రతివాళ్ళు యిష్టం వచ్చినట్లు......'' అని అత్తయ్య పూర్తి చెయ్యకముందే నేను అందుకొని,

'ఎవళ్లో యేవేవో అనుకుంటారు? అవన్నీ మన మెందుకు పట్టించుకోవటం?' అన్నాను నేను. కాన్నీ యెదుటి వాళ్ళు మనసు గురించి విపరీతంగా మాట్లాడుకొంటూ వుంటే, యెంత నిగ్రహించుకున్నా ఒకసారి కాకపోతే మరొకసారయినా బాధ కల్గక తప్పదు— అని నాకు తెలుసు.

'చూసే వాళ్లకు అలానే వుంటుంది. అనుభవిస్తే గాని తెలియదు. మొన్న, అంటే నెలరోజుల క్రితం పెద్ద తగాదా జరిగింది. పండుగకు పంపించమంటే వియ్యపురాలు పంపించనన్నది. ఒకటికి మూడు సార్లు అడిగాడు మీ మామయ్య. అయినా పంపించనన్నది. పూర్వం ప్రెసిడెంటుతో చెబుదామంటే....... ప్రతిదీ బజారులో జరిగిపోవలసిందే. చేసేది లేక మీ మామయ్య యింటికి వచ్చాడు. నా దురదృష్టం యిలా తగలబడింది కాబోలు, అని నాలో నేను ఏడ్చి వూరుకున్నాను. అమ్మ యేది చెబితే అది అంటాడు ఆ అబ్బాయి. ఆమేమో బెద్ద గొండ రాక్షసి. ఇదంతా తెలిసినప్పుడు, ఆ యబ్బాయికి నోట్లో నాలుక లేదని, అసలేం తెలియదని నా మొత్తుకున్నా కూడా మీ మామయ్య వింటేగా!'' అన్నది.

'అదంతా జరిగిపోయిందిగా. తిరిగి దోడుకొని విచారపడడ మెందుకు'' అన్నాను నేను.

"దాని మామ పట్టి త్రాగుబోతు. చేయందినట్లు అదేపని. ఇంటి విషయాలు యేమీ పట్టించుకోనడు. ఒకసారి మీ మామయ్య ఆ అబ్బాయికి యేదో చెప్పేసరికి, 'అమ్మకూ, కొడుక్కూ కాకుండా జేసి వేరు పెట్టడానికి చూస్తున్నారు'— అని మొన్న వెళ్లినప్పుడు పెద్దగానే తగవు వేసుకుందట. అదేం కాదని మీ మామయ్య చెప్పినా వినలేదట! అక్కడే నిల్చోని చూస్తున్న అతడు దిష్టి బొమ్మలాగా చూస్తూ నిల్చున్నాడట! ఆఖరికి రేపు దాన్ని చావగొట్టి పడేసినా అట్లానే చూస్తూ ఉంటాడు. దాని గొంతు కోశాడు.''

ఆవేశంగా మాట్లాడుతున్న మా అత్తయ్య కళ్ల వెంబడి అశ్రుకణాలు రాలుతున్నాయ్.

"అసలేం జరిగింది?'' అన్నాను నేను ఖంగారుగా.

"మొన్న ఈ మధ్య నుంచి తిట్లు కూడా మొదలు పెట్టిందట! అయినా జ్యోతి మాకు ఈ సంగతి చెప్పలేదు. ఒకరోజు చేనులోకి వెళ్లి గడ్డి తీసుకురమ్మన్నారట! అది వెళ్లలేనని, తలనొప్పిగా వుందని చెప్పిందట, నీకూ తెల్సుగా! మన యింటి దగ్గరవుండగా కనీసం బావిలో నీళ్లు కూడా తోడేది కాదు, అని. ప్రతిరోజూ ఎండకు వెళ్లడం మూలాన తలనొప్పి పుట్టిందేమో! దానికి, యేదో కొంప మునిగి పోయినట్లు కేకలు వేయడం మొదలెట్టిందట! ఆ సమయానికే అల్లుడు కూడా అక్కడికే వచ్చాడట! అయినా నోరు మెదపలేదట! వున్నవీ లేనివీ కల్పించి అతడితో చెప్పిందట! 'ఎందుకు అబద్ధాలు చెబుతావ్?'' అని అనేసరికి యింకా పెద్దగా అరుచుకుంటూ తిట్టడం మొదలెట్టిందట! ఒకసారి చెయ్యికూడా యెత్తిందట! అమ్మాయి చేసేది లేక యింటికి వుత్తరం రాసింది. తన సంసారంలో కష్టాలు వచ్చాయని అప్పుడే మొట్టమొదటిసారిగా రాసింది. ఇంక నేను యేడ్వడము మొదలెట్టి మీ మామయ్యను బాగా యిదిగా మాట్లాడాను. 'ఆ కష్టాన్ని తీసుకవస్తాను వుండు, మన కళ్ల యెదుటే వుంటుంది.' అని వెళ్ళాడు. అసలే కోపం మీద వున్న మీ మామయ్య, వెళ్లడంతోనే ఆమెను నాలుగు మాటలు అన్నాడట! దాంతో యిక, యిల్లు పైకి లేచిపోయేలా తిట్టడం మొదలెట్టిందట! చుట్టూ జనం చేరారట! జ్యోతి, యింట్లోకి వెళ్లి యేడ్వడం మొదలెట్టిందట! మీ మామయ్య, ప్రెసిడెంటును పిల్చుకు వచ్చి ఇవన్నీ అడిగించాడట! అంతా నా యిష్టం! మీ కెవరు చెప్పడానికి'' అని కసిరి కొట్టిందట. ''మీ అమ్మాయిని తీసుకు వెళ్లండి. తరువాత కథ నేను చూసుకుంటాను. మళ్లాడిన నాటికి మీ కాళ్ల పైన వచ్చి పడ్డా ఊహూ!' అన్నాడట ప్రెసిడెంటు. అయినా ఆమె భయపడక పోవడంతో, యింట్లో యేడుస్తున్న జ్యోతిని పిల్చి బయల్దేరారు. పరువు ప్రతిష్టల కోసం మనం ప్రాకులాడుతూ వుంటే, ఈమె బజారు కెక్కుతోంది. ఇక నిన్ను చూడనిదే మీ అమ్మ వుండలేదు. బయలుదేరు.' అన్నాడట!''..

అని అత్తయ్య పూర్తి చెయ్యకముందే నా నోట, వెంట "ఆఁ"...... అన్న మాట వెలువడింది. ఇదంతా యేదో పీడకలగా వుంది

వాళ్ళు. అమ్మో! వచ్చేస్తే యింకేమయినా వుందా? లోకం యింకా కోడి అంటు కూయలేదు! మళ్ళీ అత్తయ్య మొదలెట్టింది.

"జానీ జ్యోతి అలానే నిల్చుండి పోయిందట. 'బయలుదేరు' అని మీ మామయ్య గట్టిగా అనడంతో,

"నాన్నా......" అన్నదట. 'ముందు బయలుదేరు. ఎన్నాళ్ళని ఓర్చుకుంటాం.' అన్నాడట! అక్కడ నిల్చున్న వాళ్ళంతా, అలాగే మాట అనుకుంటున్నారట! జ్యోతి వెళ్ళి బట్టలు పెట్టెలో సర్దుకొని వెనక వసారాలో వున్న అల్లుడి దగ్గరికి వెళ్ళి,

"వెడుతున్నానండి." అన్నదట! అయినా ముఖం త్రిప్పలేదట! "మళ్ళీ నాల్గు రోజులలో రండి." అన్నదట! ఆ మాటకు తల త్రిప్పి చూశాడట! నీళ్ళు నిండిన కళ్ళతో చిన్నపిల్లవాడిలా,

"నష్టం చేసి వెడతావు జ్యోతీ?" అన్నాడట! జ్యోతి మనసు యెలాంటిదో నీకూ తెల్సుగా! 'వెళ్ళను. మిమ్మల్ని విడిచి వెళ్ళను అని వెలుపలికి వచ్చి రేపువుదయం.వెడదాంలే నాన్నాగారండి లేదు.' అని చెప్పిందట! ఆ రాత్రి జరిగినదంతా మీమామయ్యతో చెప్పి తరవాత వస్తానులే. నువ్వు వెళ్ళు.' అని చెప్పిందట! చేసేదిలేక మీ మామయ్య తిరిగి వచ్చాడు. తరవాత పది రోజులకు వచ్చి నాల్గు రోజులు వుండి వెళ్ళింది. అప్పుడు అత్త యేదో మాట 'పోయిందట' ఇల్లా వుంది బాబు'— అని వ్యాఖ్యచేసి దీర్ఘంగా నిట్టూర్చింది.

మొదట అతగాడి మీద యెంత కోపం వచ్చిందో ఈ మాటలు విన్న తర్వాత అంతకు రెట్టింపు జాలి కల్గింది. మనసు లోనే జోహారులర్పించుకున్నాను.నిజంగానే ఆ సమయంలో వస్తే జ్యోతి జీవితం యేమయి వుండేది!

"ఏమి లేనులే అత్తయ్యా." అనగలిగాను. మా అత్తయ్య కళ్ళజోడు తీసి కొంగుతో కన్నీటిని తుడుచుకుంది.

"ఇదంతా మీ మామయ్య చేసిన పని. అప్పుడు నేను యేడిస్తే అందరూ నానా మాటలు అన్నారు. ఇపుడు తెలుస్తుందిగా!" అన్నది. ఇంక ఆ టాపిక్ మార్చాలనే వుద్దేశంతో,

# ఏది నిజం?

"సుశీ యెపుడు వస్తుంది?" అన్నాను. అంతలోనే ఉషలోపలి నుండి పరుగెత్తుకొని వచ్చి

"బావా! ఈ లెక్కం చెప్పు." అన్నది అత్తయ్య లోపలికి వెళ్ళి కాఫీ తీసుకువచ్చింది. నేను వెళ్ళడానికి లేచినపుడు,

'నిన్ను తప్పకుండా ఒకసారి రమ్మన్నది. వెళ్ళేటప్పుడు కూడా రెండుసార్లు చెప్పింది. అన్నది.

"సరే. రేపు వుదయం వెడతాను.' అని యింటికి వచ్చాను. కాని ఆ రాత్రి నిద్రకూడా నాకూ చాలసేపటివరకు దూరమయింది. ఆ సంబంధం చెయ్యడానికి అక్కడి వాళ్ళ యెవరు కారణమో వూహించుకోలేక పోయాను. అప్పట్లో మంచి సంబంధం కనపడక తిరుగుతున్నాడు మామయ్య. కానీ యింట దగ్గర వత్తిడి యెక్కువవడం మూలాన చివరికు ఈ సంబంధాన్ని తీసుకువచ్చాడు. అందరికీ యిష్టమయింది అంటే జ్యోతికి యిష్టమో అయిష్టమో ఆమెకు ఒక్కదానికి మాత్రమే తెలియవాలి గాని ఆఖరికి మా అత్తయ్యకు మామయ్యకూ కూడా తెలియదు. ఈ క్రొత్త నిబంధనల ప్రకారం— అడిగారు, ఇష్టమే అన్నది. జ్యోతి హృదయంలో ఒకటైనా కలిగిన భావాలు, యెట్టి పరిస్థితులలో నైనాసరే, ఆత్మీయులకు కూడా చెప్పదు. అమ్మా నాన్నకు వ్యతిరేకంగా నడుచుకోదు— అన్న సంగతి అందరకూ తెలుసు.

బంధువులంతా వచ్చేశారు. ఇంకా ఒక్క రోజు మాత్రం పెండ్లి వుంది. అపుడు జరగరాని ఒక దుస్సంఘటన జరిగింది. అప్పటివరకు అలాటివి, కథలలోనే వుంటాయను కున్నాను కాని, నిజ జీవితంలో జరుగుతాయని అనుకోలేదు. అక్షరాల ఈ సంఘటన నా కళ్ళ యెదుట జరిగింది—

ఆ ఉదయం ఒక ఉత్తరమున్న పుత్తరము రానే వచ్చింది.

"అత్త మహా గయ్యాళి. చుట్టుపక్కల వూళ్ళవాళ్ళకు ఈ సంగతితెలుసు. మామ యెప్పుడూ త్రాగుతూనే వుంటాడు. మీ అల్లుడిగారికి నోట్లోనాలుకలేదు. అందుకే యిన్ని రోజులనుంచి వాళ్ళకు సంబంధాలు రాలేదు. అంత ఆస్తి కలిగి, ఒకడే కొడుకు అయివుండి కూడా మీరు యిచ్చే నాలుగు వేలకు ఒప్పుకున్నారంటే అర్థం అదే. చూస్తూ చూస్తూ మీ అమ్మాయిని నట్టేట్లో ముంచకండి." అని వుంది.

దురదృష్టవశాత్తు అక్కడ నేను వుండడము వలన చదవడం తటస్థించింది. దాంతో మా అత్తయ్య యిల్లు లేచిపోయేలా శోకాలు మొదలెట్టింది. ఎక్కడి వాళ్ళక్కడ కంగారు పడి పోతున్నారు. మా అత్తయ్య వైపు చుట్టాలంతా చిన్నగా రాగాలు తియ్యడం మొదలెట్టారు. ఇంకో మహాతల్లి వచ్చి మళ్ళీ ఆ వుత్తరాన్ని చదవమన్నది. నేను చదువుతున్నాను. ఎక్కడి నుంచో మామయ్య విసురుగా వచ్చి చేతిలో కాగితాన్ని లాగి ముక్కలుచేసి—

'నీవు పగుల్తుంది— జాగ్రత్త.' అని చెయ్యి యెత్తాడు.

అలాంటి వుగ్రరూపంలో మామయ్యను నేను యేనాడూ చూడలేదు. ఎంతో ఆప్యాయంగా పిలుస్తుండే వాడు నన్ను.

రాను రాను ఇంట్లో శోకాల స్థాయి మించుతోంది. మామయ్య కాలుగాలిన పిల్లిలా అటూ యిటూ తిరుగుతున్నాడు. అంతకంటే ఆయన ఆ సమయంలో చేసేదేమీ లేదేమో! ఆయన విచారపడడాన్ని చూస్తుంటే నా గుండె తరుక్కు పోయింది. కానీ నేను మాత్రం యేం చేస్తాను? గుడ్లప్పగించి చూస్తున్నాను. అంతలో యెవరో నా తెలివైన సలహా యిచ్చారు.


"అమ్మాయిని అడుక్కోండి. దాని యిష్ట ప్రకారం చేద్దాం." అన్నారు. కానీ ఆ మాట యీ విషమ పరిస్థితిని తీరుస్తుందా! ఇంత జరిగిన తరువాత, అందరూ యిలా అనుకుంటున్న సమయంలో యే అమ్మాయి మాత్రం ఆ బంధానికి యిష్టపడుతుంది?

ఒక మహానుభావుడు వెళ్ళి—


"జరిగిందంతా చూస్తూనే వున్నావు. ఇపుడు ఈ సంబంధాన్ని తిరస్కరిస్తే నలుగురిలో నవ్వులాట్లు కావడమే కాకుండా యిక నీకు............... చెప్పు. నీ యిష్ట

ప్రకారం చెప్తాం." అన్నాడు.

"మీ అందరికీ యిష్టమయితే నాకూ యిష్టమే." అన్నది జ్యోతి. కానీ ఆ మాట తర్వాత కనుకొలకుల్లో కన్నీటి బిందువులు స్పష్టంగా కనిపించాయి. అక్షరాల ఆ రోజు జ్యోతి అన్న మాటలు యివి. ఆ వయసులో వున్న ఆడపిల్లలు అంత చక్కగా జవాబు చెబుతారా? అని ఆశ్చర్యం కల్గింది నాకు. తరువాత ఒక్క క్షణం కూడా అక్కడ వుండకుండా యింటికి వెళ్ళిపోయాను. ఈ సంగతి పెళ్ళికొడుకుకు కూడా తెలిసిందట! కానీ అంతగా


## జీర్ణకోశమునందు కలుగునట్టి ఒడుదొడుకులు మా జోలికిరావు!




ఏలయన మేము ఈ మధ్య ఫిలిప్స్ మిల్క్ ఆఫ్ మెగ్నీషియాను వాడుట ప్రారంభించినాము.

అజీర్ణ కారణమునకు ఏరుకొనదగిన మేటి ఔషధములలో ఫిలిప్స్ మిల్క్ ఆఫ్ మెగ్నీషియా ఒకటి—సుకుమారమైన జీర్ణకోశమున పుట్టు అధిక అమ్లమును త్వరితముగాను, సంపూర్ణముగాను, సురక్షితముగాను హరించుటయేగాక ఫిలిప్స్ మిల్క్ ఆఫ్ మెగ్నీషియా మీకు అప్పుడప్పుడు కలుగు అజీర్ణము, మందాగ్ని, గొంతుకు మంట లేక పైత్యమునుండి ఉపశమనము కలిగించును—అటువంటి మేటి ఔషధము మీ ఇంట లేకుండ ఉండవద్దు — సురక్షితమైనది, నమ్మదగినదియైన ఫిలిప్స్ మిల్క్ ఆఫ్ మెగ్నీషియా మీ కుటుంబములోని వారందరికిని ఉపయోగపడును.

ఫిలిప్స్ మిల్క్ ఆఫ్ మెగ్నీషియా మలబద్ధకమును బాజాకుగాను, పూర్తిగాను నివారించి, మీ జీర్ణకోశమును క్రమపద్ధతికి తీసికొనివచ్చి మీకు హాయిని కలిగించును.

**ఫిలిప్స్**

మిల్క్ ఆఫ్ మెగ్నీషియా




మాన్యుఫాక్చరర్: వింత్రోప్ ల్యాబరేటరీస్ : డేవ్ మెడికల్ స్టోర్సు (మాన్యుఫాక్చరింగ్) ప్రైవేట్ లిమిటెడ్

# ఏది నిజం?

పట్టించుకోలేదు.

మరునాడు ఒక వైపు పెండ్లి జరుగుతుంటే, మరోవైపు మా అత్తయ్య యేడుస్తూ యింట్లో పడుకొంది. గుండె నిబ్బరం చేసుకుని అంతా మామయ్యే జరిపించాడు. మామయ్యను ఆరోజు ఎంతగా మాట్లాడిందో తల్చుకుంటుంటే అసహ్యంతోపాటు ఏదో విధమయిన జాలి కూడా వేస్తుంది. ఈ విధంగా జ్యోతి పెండ్లి జరిగింది. — ఏ అర్ధరాత్రికో నిద్ర పట్టింది.—

మరునాడు పొద్దున్నే బయలుదేరాను.

* * *

జ్యోతిని గురించి అత్తయ్య చెప్పిన మాటలనే నెమరు వేసుకుంటూ వూరు చేరాను.

ఆ వూరు, జ్యోతి అత్తవారి యిల్లు యిదివరకు ఒకసారి (పెండ్లి సమయంలో) చూసివున్నదే కనుక సరాసరి అంటే మధ్య ఏ ఒక్కరిని వాకబు చెయ్యకుండా వాళ్ళ యింటికి వెళ్ళాను.

జ్యోతి అత్తవారిది మేడ. రంగులు క్రొత్తగా వేశారులాగుంది. కొట్టవచ్చినట్లు కనబడుతున్నాయి. అప్పట్లో పగిలి వున్న ప్రహరీని బాగు చేయించారు. ఇంటి ముందు పూల మొక్కలు, అవన్నీ కలసి యేదో క్రొత్త శోభను కూరుస్తున్నాయి.


మొట్టమొదట జ్యోతిని చూడటమే తటపటాయిస్తుందేమో! ఆ విచార వదనాన్ని యెలా చూడాలి? అన్న సంశయం పీడిస్తోంది. ఎట్టకేలకు కాంపౌండు దాటి గుమ్మంలోనికి వెళ్ళాను. వరండాలో వున్న జ్యోతి అత్తయ్య నన్ను చూసి,

"ఎన్నాళ్ళకి వస్తున్నావేం బాబు! నీళ్ళు పోస్తానుండు కాళ్ళు కడుక్కుందువుగాని" అని నవ్వుతూ లోనికి వెళ్ళింది.

'ఇది యేమిటి?' అన్న ప్రశ్న యెదురయింది. కనిపించడంతోనే పెడసరంగా ప్రవర్తిస్తుందనుకున్నాను. కాని యిలా జరిగింది. తరువాత కాఫీ యిచ్చింది. కుశల ప్రశ్నలు అయిపోయిన తర్వాత,

"అమ్మాయి, యిపుడే మామిడి తోటలోనికి వెళ్ళింది. జ్యోతి మా కోడలుగా రావడం ఒకవిధంగా అదృష్టమే." అన్నది. ఆ మాటలలో వ్యంగ్యం వినిపించడం లేదు. హృదయపూర్వకంగానే చెబుతున్నట్లుంది.

"చాల సంతోషమండి." అన్నాను నేను చిరునవ్వుతో.




"చూడు బాబు—మన మనసులు మనం చేసుకుంటే తప్పా? తీరికలేని సమయాల్లో యెలా పుట్టింటికి పంపించం? ఒక రోజు మీ మామయ్య వచ్చి సంసారంగుట్టును రచ్చ కెక్కించాడు.—" అన్నది. ఆమె చెప్పే మాటలు కూడా నిజంలాగానే కనిపిస్తున్నాయి.

"హూఁ"— అని మాత్రం అన గలిగాను.

"మీ మామయ్య నన్ను గురించి విపరీతంగా చెప్పి వుంటాడు. కావాలంటే నన్ను గురించి జ్యోతిని అడుగు." అన్నది.

'అరె! హామీ కూడా యిచ్చిందే!' అనుకున్నాను. తరువాత యేవేవో మాట్లాడి యింట్లోకి వెళ్ళింది.

'అయితే అత్తయ్య చెప్పిందంతా అబద్ధమేనా? ఈమె అలా ప్రవర్తించడానికి ఆస్కారమే లేదు!' అనుకున్నాను. సాయంత్రం నాలుగు గంటలయింది. నా మనస్సు పరిపరి విధాల పోతోంది. అత్తయ్య చెప్పిన మాటలకు అర్థం లేదా? ఈమె అన్న మాటలలో నిజం లేదా? అదే నా సందేహము. మేఘాలు దట్టంగా కమ్ముకున్నాయి. గాలి హోరు యెక్కువయింది. అకస్మాత్తుగా నా దృష్టి గుమ్మం వైపు మళ్ళింది.

"ఎంత చేసినా యింతే! ఛీ! ఈ బ్రతుకు పాడుగాను." అని అనుకుంటూ జ్యోతి వచ్చి గుమ్మంలో షాక్ తగిలినదానిలా ఆగిపోయింది. తల దించుకొని,

"ఎపుడు వచ్చావ్?" అన్నది. నేను చెప్పాను. అప్పటికీ యిప్పటికీ జ్యోతిలో యెంతో తేడా వుంది! తరువాత జ్యోతి మాట్లాడకుండా లోనికి వెళ్ళింది. ఆమె వుద్దేశ్య మేమిటో నాకు అర్థం కాలేదు. మొత్తం మీద కేకలు వేసింది అత్త, అని స్పష్ట పడింది. నాతో మాట్లాడటానికి యెందుకంత భయమో లేక యేమిటో నాకు అర్థం కాలేదు. అప్పుడు తలదువ్వుకో లేదు. ఒంటిమీది బట్టలన్నీ మాసివున్నాయి. అదే కారణమేమో? అనుకున్నాను.

దాదాపు ఆరు గంటలకు తలదువ్వుకొని మంచి బట్టలు కట్టుకొని వరండాలోనికి వచ్చి,

"మా యిల్లు యెలా వుంది?" అన్నది చిరునవ్వుతో—

"బాగానే వుంది." యాంత్రికంగా అన్నాను. వీళ్ల మనస్తత్వాలేమిటో నాకు బోధపడకుండా వుంది. తల యెత్తి చూశాను.

ఆ ముఖంలో రెండు సంవత్సరాల క్రితం కళ— బహుశా కృత్రిమంగా వేసుకు వచ్చే సింది.

"ఒక్కసారయినా యింటికి రాలేదే! ఇప్పటికి నన్ను మర్చిపోయావు కదూ!" అన్నది చిరునవ్వుతో. ఇప్పుడు నా హృదయం సంతోష





ఎంత వ్యత్యాసమో! మెరయుచుండే తెలుపు! నిష్కళంకమైన శుభ్రత! ఇది యెల్లముద్దల కొలదీ నురగ గల సర్ఫ్ యొక్క ఉతికే అధిక శక్తివల్లనే. మీ ఉతుకును చాలా సులభం చేస్తుంది. మీ బట్టలన్నిటిని ఉతుకుటకు సర్ఫ్‌ను వాడండి ...పిల్లల బట్టలు, షర్టులు, చీరలు, ప్రతీదీ. సర్ఫ్‌తో ఇంట్లో ఉతుక్కోండి!

# సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకును

ఎస్‌యు. 45-140 TL

హిందుస్తాన్ లీవర్ ఉత్పత్తి




**మూతక (బహిష్టు) కడుపు నొప్పి!**
**సంతానము లేకుండుట!!**

గర్భకోశములో కండ్రణము, పురుగులు కారణము వలన సంతానము లేకుండుట, తెల్లపసుట, నడుమునొప్పి బహిష్టు రంగుమార టం, రొమ్ము లణగుట, కడుపు ఉబ్బసము మొదలైన వాటిని నివారించి, దేహదారుఢ్యము, దేహ (లావణ్యము) తేజస్సు నిచ్చును. వివరములకు 50 పై|| స్టాంపుతో వ్రాయవలయును.

ఒక నెలకైన ఔషధము ధర రు 15/- పోస్టేజి రు 3/- మొత్తం రు 18/- M. O. పంపి రిజిష్టర్ ద్వారా పార్శల్ పొందండి.

ఎ.ఎస్. వైద్యశాల, నెం. 13, స్టేషన్ వ్యూ రోడు, కోడంబాక్కం, మద్రాసు-24.

**ఆపరేషన్ లేకుండా!**

**స్త్రీ సంజీవి నెం. 3**
**ముట్టునొప్పి బిలుకూల**

సమస్త దీర్ఘ, మొండి ముట్టుకడుపు నొప్పి యితరులను అతిశక్తివంతము, దివ్యవంతమునైన, అపూర్వ మూలికల చేతనే తయారు చేయబడిన దివ్యౌషధ సేవచే అశ్చర్యకరముగా సోదరీమణులు స్వస్థత నొందుటయే గాక మాతృత్వ మును కూడా పొందియున్నారు. పత్యములేదు.

వెల: 10-00 పోస్టేజి, ప్యాకింగ్ అదనం.
శ్రీ నాగార్జున మూలికా కుటీరం,
తెనాలి (ఆంధ్ర)

# ఏది నిజం?

తరంగాల మీద తేలియాడుతోంది. నా నెత్తి మీద వున్న యేదో బరువు దించివేసినట్లు వుంది. ప్రశాంతంగా, గాలి పీల్చుకున్నాను. వాతావరణం కూడా యెంతో చక్కగా వుంది. నేను రాకపోవడానికి కారణం కేవలం నిరాధారమైనదే — అనుకున్నాను, కాని ఆ సంగతి చెప్పలేదు.

"ముత్యంమీద అదృష్టవంతురాలివి. నిన్ను యిలా చూస్తుంటే నాకు యెంత సంతోషంగా వున్నదో తెలుసా?" అన్నాను టాపిక్ మార్చి.

"మరేమనుకుంటున్నావ్?" అన్నది సిగ్గుతో తల దించుకుని. విరబూసిన చెక్కిళ్లపై ఎక్కడో మబ్బుల వన్నెటి రేఖలు నా మనో నేత్రానికి కన్పించి కలత బెడుతున్నాయ్. నేను వినినదానికి, చూసిన దానికి యే మాత్రం సంబంధం లేకపోయే సరికి తికమక పడుతున్నాను. ఏది నిజమో తేల్చుకోలేని స్థితిలో పడ్డాను.

"సంతోషంగా వుంటున్నారు కదూ!" నా యెద్దకే వున్న గాఢమయిన స్నేహమే నన్ను ఈ మాట అడగడానికి పురికొల్పింది.

భయంకరంగా మేఘాలు గర్జించాయ్. జ్యోతి మాట్లాడిందో లేదో వినిపించలేదు. అప్పటివరకు ఓపిక పట్టిన వరుణదేవుడు విజృంభించాడు. ప్రక్కనే ఆడుకుంటున్న నా పసిపాప భయపడి జ్యోతి ఒడిలో పడింది. నేనూ, జ్యోతి వర్షంకేసి చూస్తూ వుండి పోయాము. కుండపోతగా కురిసిన వర్షం పావుగంటలో వెలిసింది. నేను కాంపౌండు లోనికి వచ్చి ఆకాశం కేసి చూశాను. తూర్పు వైపున యేడు రంగుల ఇంద్ర ధనుస్సు పెద్దది వేసింది. చిన్నప్పుడు మేము వర్షంలో ఆడుకుంటుంటే పెద్ద వాళ్ళు కేకలేసేవాళ్ళు —

"జ్యోతి యిలారా." అని సంతోషంగా పిల్చాను. చిన్ని పాపను యెత్తుక వచ్చింది.

"ఇంద్రధనస్సుచూడు, ఎంత అందంగా వుందో!" అన్నాను. సూర్య కిరణాలు గడ్డి మీద వున్న నీటి బిందువులపై పడి వేలకు వేలు యింద్రధనుస్సులు యేర్పడుతున్నాయ్. అబ్బ! యెంత సంతోషం? సంతోషంతో జ్యోతి ముఖంలోకి చూసిన నాకు కళ్ళు తిరిగి పడిపోయినంత పనయింది. కాళ్ళ క్రింద భూమి బ్రద్దలై అంతు దొరకని అగాధాలలో కూరుకు పోతున్నట్లని పించింది. ఈ సారి జ్యోతి తల దించలేదు. రెండు కనుకొలకుల్లో నీటి బిందువులు అస్పష్టంగా కనిపిస్తున్నాయి. రెండు పెద్ద యింద్రధనస్సులు యేర్పడ్డాయ్. ఆ చిన్ని కన్నీటి బిందువులలో యే బ్రహ్మాండ విషాద సాగరాలు గర్భితమయి వున్నాయో. ఇంద్ర ధనుస్సు వేస్తే సకల చరాచర ప్రపంచం సంతోషిస్తుంది. అంటారు. మరి యిప్పుడు నేను నవ్వాలా? యేడ్వాలా? అంతు పట్ట కుండా వుంది. నేను ఏకటంగా చూస్తున్నా.

"ఆ కన్నీటి చుక్కలేమిటి జ్యోతీ?" అన్నాను.

"మనం చిన్నప్పుడు వర్షంలో ఆడు కున్న రోజులు గుర్తు వచ్చాయి." అంతే అని చరచరా యింట్లోకి వెళ్ళి పోయింది.

అప్పటివరకు నాకు తెలిసింది — జ్యోతి యేదో దాస్తున్నది అని. కేవలం అది గుర్తు రావడంవలన ఈ కన్నీటి చుక్కలు రాలేదు. ఆ రోజు ఆకాశరామన్న ఉత్తరానికి అత్తయ్య చెప్పినదానికి, అపుడు చూసిన దానికి సంబంధం వున్నదన్నట్లు అని పిస్తోంది. గుండెలు పిండే దుస్సంఘటనలతో చిత్రహింసపడుతూనే సంతోషంగా మాట్లా డటం నేర్చుకుందా? లేక జీవిత కఠోర సత్యాలు నేర్పాయా?

ఇంతటితో ఆగిపోతే, అంటే నా విశ్వా యాన్ని మార్చకుండా వుండే సంఘటనలు జరగకపోయినట్లయితే, అత్తయ్య చెప్పి నదీ, ఆకాశరామన్న ఉత్తరమూ నిజమే నమ్మకునేదాన్ని. అంటే తరవాత అయినా నిజంకాదని నిర్ణయం చేయలేను — ఏమిటో?

రాత్రి భోజనంచేసే టప్పుడు పెరుగు వెయ్యడానికి వచ్చిన జ్యోతితో,

"రేపు వుదయం వెళ్ళిపోతాను" అన్నాను.

"ఇక్కడ వుండ బుద్ధియ్యటం లేదు గదూ! ఈ దుర్భాగ్యురాలిని చూడ బుద్ధి కావడం లేదు కదూ!" అన్నది. దీనంగా చూసింది. కథ అడ్డం తిరిగింది అనుకొని—

"అదేంలేదు. వుండిపోతాను." అన్నాను.

# ఏది నిజం?

జ్యోతి దీర్ఘంగా నో నిట్టూర్పు విడిచి వెళ్ళింది.

వరండాలో చల్లగాలికి పడుకున్నాను. జ్యోతి సంసారంలో యెంతగా సుఖశాంతులు లేకుండాపోయాయో! అందుకే గాబోలు ఆ మహానుభావుడు యింతవరకు కన్పించకుండా వుంది!' అనుకుంటూ ఆకాశంలోకి చూస్తున్న నాకు లోపల గదిలో నుండి మాటలు వినిపించేసరికి అటు విన్నాను.

"మరి అంత భయ మేమిటండీ! రేపు ప్రొద్దున్నే పలకరించండి." నమ్రతగా, భర్తతో అంటోంది జ్యోతి.

"ఏమోనా! నన్ను గురించి యిప్పటికే మీ వాళ్ళు, చెప్పి వుంటారు." అన్నాడు. దాంతో జ్యోతి గల గల నవ్వింది.

"నీలి ఆకాశంలో చుక్కలు చూడు జ్యోతీ. చంద్రుడు చూడు, మనను చూసి సిగ్గుపడిపోతున్నాడు. పచ్చగడ్డిపై నీటి చుక్కలు చూడు యెలా మెరిసిపోతున్నాయో" అంటున్నాడు. కొంప తీసి ఆయనకు కవిత్వం కూడా వచ్చునన్న మాట! అనుకున్నాను నేను.

"పోండి. చిన్నపిల్లల్లాగ" జ్యోతి మృదువుగా అంటోంది. "మనం ఎప్పుడూ చిన్నపిల్లలమే జ్యోతీ" అన్నాడు అతను.

"అబ్బ! వుండండి!!" మత్తుగా వెలువడ్డాయి జ్యోతి నోటిమాటలు. నేను మెల్లగా లేచి కాంపౌండులోనికి వచ్చాను. ఇపుడు కొత్తగా అయోమయంలో పడిపోయాను. ఏది నిజం? ఆనాడు పెండ్లిలో జరిగిన ఘోరదుస్సంఘటన అబద్ధమా? అత్తయ్య చెప్పింది నిజం కాదా? అయితే మరి సాయంత్రం జ్యోతి కళ్ళల్లో వున్న కన్నీటి బిందువులకు అర్థం? మొట్టమొదట తను చూసినపుడు వినుక్కుంటున్న దానికి వ్యాఖ్య? భయంకర దుస్సంఘటనతో పాటు, కష్టసుఖాలు కూడా వున్నాయా జ్యోతి సంసారంలో! ఇవి రెండు వొకే సంసారంలో వుండడం యెలా సాధ్యం? అయితే వీటి రెంటిలో యేది అబద్ధం? ఏది నిజం?

ఇంతకూ యేది నిజమో తెలియకుండా ఆ రోజు తెల్లవారింది. ●


ఇప్పుడు నేషనల్ ఎక్కో


మోడల్ ఎం బి టి-1504

భారత దేశపు ఏకైక ట్రాన్సిస్టర్ కం మైన్స్ సెట్ అద్వితీయమైన శ్రేష్ఠమైన ట్యూనింగ్ సాధనంతో మీకు లభిస్తుంది!

గత సంవత్సరం మేము మొదటి ట్రాన్సిస్టర్ కం మైన్స్ సెట్ మోడల్ ఎం బి టి-1504 ప్రవేశ పెట్టాము. ఈ ఏడాది మేము మరో అడుగు ముందుకు వేశాము. ఎం బి టి-1504 మీకిప్పుడు క్రొత్త ట్యూనింగ్ సాధనంతో లభ్యమవుతుంది. ఒకప్పుడు మీరు ఎంతో శ్రమపడ్డా దొరకని షార్ట్‌వేవ్ స్టేషన్లను ఇప్పుడు చిటికెలో ట్యూన్ చేయవచ్చు. విస్పష్టమైన శబ్దం, అద్భుతమైన స్వరం వింటూ ఆనందించవచ్చు. ఇతర ప్రత్యేకతలు: 13 ట్రాన్సిస్టర్లు, డయోడులు; 4 బాండులు; టోన్ కంట్రోలు; అండాకారపు స్పీకరు; ప్లేయర్, టేప్‌రికార్డర్, వేరే స్పీకర్ అమర్చడానికి అవకాశం. 6 టార్చి సెల్స్, బాటరీ సెట్, లేక 230 వోల్ట్ ఏ సి మైన్స్‌తో పని చేస్తుంది.

GRA

జనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ లిమిటెడ్.
బొంబాయి • కలకత్తా • మద్రాసు • ఢిల్లీ
బెంగుళూరు • సికింద్రాబాదు • పాట్నా






నేను నేషనల్-ఎక్కో రేడియోనే కొంటాను.

ప్రతి సెట్టుకు రక్షణ చిహ్నం.

